# ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్

## పేపర్ - 3: మోడల్ గ్రాండ్ టెస్ట్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** గాంధీజీ వ్యూహాలు, గున్నార్ మిర్దాల్ విస్తరణ వ్యూహాన్ని అనుసరించిన ప్రణాళిక ఏది?

1) 2వ ప్రణాళిక 2) 4వ ప్రణాళిక
3) 5వ ప్రణాళిక 4) నిరంతర ప్రణాళిక

**2.** సూచనాత్మక ప్రణాళికను అమలు పరచడానికి అనువైన ఆర్థిక వ్యవస్థ ఏది?

1) పెట్టుబడిదారీ వ్యవస్థ 2) సామ్యవాద వ్యవస్థ
3) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ 4) నియంతృత్వ వ్యవస్థ

**3.** 'పురా' నమూనాను ఏపీజే అబ్దుల్ కలాం ప్రతిపాదించారు. దీన్ని ఎవరు సమర్థించారు?

1) ఎ.ఎం. ఖుస్రో 2) కె.సి. పంత్ 3) సి. రంగరాజన్ 4) కె.ఎం. ఫణిక్కర్

**4.** స్వదేశీ వనరుల ద్వారా తక్కువ నిధులను సమకూర్చుకున్న ప్రణాళిక ఏది?

1) 2వ 2) 3వ 3) 5వ 4) 8వ

**5.** 'ట్రికిల్ డౌన్ థియరీ ఆఫ్ డెవలప్‌మెంట్' చెప్పేది

1) విశ్వ అభివృద్ధి అన్ని రంగాలకు విస్తరిస్తుంది.
2) అభివృద్ధి శ్రామికుల డిమాండ్ పెరుగుదల ద్వారా కింది స్థాయి వరకు వృద్ధి సాధిస్తుంది.
3) అభివృద్ధి కావాల్సిన చోట సంపద కేంద్రీకరించాలి.
4) ఏదీ సరికాదు

**6.** కిందివాటిలో భారతదేశ ఆర్థిక ప్రణాళిక ముఖ్యంగా సాధించని విజయాన్ని గుర్తించండి.

1) ఆర్థిక వ్యవస్థను ఎగుమతుల వైపు మరలించడం
2) జాతీయ ఆదాయంలో ఆర్థిక వృద్ధి సాధించడం
3) పటిష్ఠమైన సాంఘిక వ్యవస్థాపనా సౌకర్యాలు నిర్మించడం
4) శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంలో అభివృద్ధి సాధించడం

**7.** రెండో ప్రణాళిక ప్రధాన లక్ష్యాన్ని గుర్తించండి.

1) వ్యవసాయ రంగ అభివృద్ధి 2) పేదరిక నిర్మూలన
3) భారీ, మౌలిక పరిశ్రమ అభివృద్ధి 4) సమ సమాజ స్థాపన

**8.** రెండో ప్రణాళికా కాలంలో భిలాయ్ ఉక్కు కర్మాగారాన్ని ఏ రాష్ట్రంలో నెలకొల్పారు?

1) మధ్యప్రదేశ్ 2) చత్తీస్‌గఢ్ 3) బిహార్ 4) ఝార్ఖండ్

**9.** 3వ ప్రణాళిక ప్రధాన లక్ష్యం ఏమిటి?

1) ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి 2) జన నాణ్యతను పెంచడం
3) మానవ వనరుల అభివృద్ధి 4) సహజమైన సాంఘిక న్యాయం

**10.** 6వ ప్రణాళికలో ఏ ప్రణాళికా లక్ష్యాన్ని ఇంపోజ్ చేశారు?

1) 5వ ప్రణాళిక
2) 7వ ప్రణాళిక
3) 4వ ప్రణాళిక
4) నిరంతర ప్రణాళిక

**11.** పేదరికంపై ప్రత్యక్షంగా దాడి చేసిన ప్రణాళికగా దేన్ని పేర్కొంటారు?

1) 4వ
2) 5వ
3) 6వ
4) 7వ

**12.** 'ఎగ్జిమ్' బ్యాంకును ఏ ప్రణాళికా కాలంలో ప్రారంభించారు?

1) 5వ
2) 6వ
3) 7వ
4) 8వ

**13.** వకీల్ – బ్రహ్మానంద రూపొందించిన వేతన వస్తు వ్యూహాన్ని కొంత వరకు అమలు చేసిన ప్రణాళిక ఏది?

1) 7వ
2) 8వ
3) 9వ
4) 10వ

**14.** సాపేక్ష పేదరికాన్ని కొలిచే కొలమానం ఏది?

1) తలల లెక్కింపు పద్ధతి
2) సేన్ పేదరికపు సూచీ
3) లారెంజ్ వక్రరేఖ, గినీ గుణకం
4) పేదరికపు సంధి సూచీ

**15.** విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించేందుకు నియమించిన కమిటీ

1) కురియన్ కమిటీ
2) స్టిగ్లజ్ కమిటీ
3) కె.ఎన్. సింగ్ కమిటీ
4) రాకేశ్ మోహన్ కమిటీ

**16.** 'ఫెరా' స్థానంలో 'ఫెమా' ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2000, జూన్
2) 2001, జూన్
3) 1999, జులై
4) 2002, జూన్

**17.** చిన్నతరహా పరిశ్రమల అధ్యయనానికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

1) కార్వే కమిటీ – 1955
2) అబిద్ హుస్సేన్ కమిటీ – 1997
3) ఎస్.సి. గుప్తా కమిటీ – 1999
4) అన్నీ

**18.** సూక్ష్మ, చిన్నతరహా, మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి చట్టం – 2006 ప్రకారం తయారీ రంగంలో చిన్నతరహా పరిశ్రమల పెట్టుబడి?

1) రూ.10 లక్షల నుంచి రూ.2 కోట్లు వరకు
2) రూ.25 లక్షల నుంచి రూ.5 కోట్లు వరకు
3) రూ.2 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు
4) రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు

**19.** భారతదేశంలో ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తున్న అతి పురాతన పరిశ్రమ ఏది?

1) ఇనుము – ఉక్కు పరిశ్రమ
2) రసాయన పరిశ్రమ
3) వస్త్ర పరిశ్రమ
4) మోటారు రవాణా పరిశ్రమ

**20.** కింది ఏ పరిశ్రమలో మహిళలు గరిష్ఠ సంఖ్యలో కార్మికులుగా పనిచేస్తున్నారు?

1) చేనేత పరిశ్రమ
2) జనపనార పరిశ్రమ
3) బొగ్గు – రవాణా పరిశ్రమ
4) తేయాకు పరిశ్రమ

**21.** భారతదేశంలో పరిశ్రమల అభివృద్ధి చట్టాన్ని, పరిశ్రమల అభివృద్ధి క్రమబద్ధ చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1948 2) 1951 3) 1954 4) 1957

**22.** భారతదేశ పరిస్థితుల దృష్ట్యా చిన్నతరహా పరిశ్రమల స్థాపన ప్రధాన లక్ష్యం

1) మూలధన సాంద్రత ఉత్పత్తులను ప్రోత్సహించడం

2) ఉద్యోగ అవకాశాలు కల్పించడం

3) ముడి సరకుల వినియోగాన్ని పెంచడం

4) ఏదీకాదు

**23.** ప్రస్తుతం ప్రభుత్వ రంగానికి పరిమితమైన పరిశ్రమలెన్ని?

1) 3 2) 6 3) 12 4) 18

**24.** 1977 జనతా పారిశ్రామిక తీర్మానం ప్రకారం పారిశ్రామిక క్షేత్రాలను ఎప్పటి నుంచి ప్రారంభించారు?

1) 1979, మే 1 2) 1978, మే 1 3) 1980, మే 1 4) 1977, మే 1

**25.** ప్రస్తుతం దేశంలో ఎన్ని పారిశ్రామిక క్షేత్రాలు ఉన్నాయి?

1) 325 2) 352 3) 402 4) 422

**26.** 1991లో నూతన ఆర్థిక పారిశ్రామిక విధానం ప్రకటించే సమయానికి భారత పారిశ్రామిక వృద్ధి రేటు ఎలా ఉంది?

1) 3.5% 2) 2.5% 3) 1% 4) 4.5%

**27.** పి.వి. నరసింహారావు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల్లోని అంశాలను గుర్తించండి.

1) సరళీకరణ 2) ప్రైవేటీకరణ 3) ప్రపంచీకరణ 4) అన్నీ

**28.** 1991 నూతన పారిశ్రామిక విధానం ముఖ్య లక్షణాలు/ లక్ష్యాలు

1) లైసెన్స్ విధానం రద్దు 2) ప్రభుత్వరంగం కుదింపు

3) ఎంఆర్‌టీపీ, ఫెరా చట్టాలను సడలించడం 4) అన్నీ

**29.** 'గోల్డెన్ షేక్ హ్యాండ్' పథకం అంటే ఏమిటి?

1) ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేయడం

2) ప్రభుత్వరంగ సంస్థల్లోని ఉద్యోగులను స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయడానికి ఉద్దేశించిన పథకం

3) ఖాయిలా పడిన సంస్థలను మూసివేసే పరిశ్రమ

4) పరిశ్రమలను ఆధునికీకరించడానికి చేసిన పథకం

**30.** భారతదేశంలో విదేశీ పెట్టుబడులు అధికంగా పొందుతున్న రాష్ట్రం

1) మహారాష్ట్ర 2) గుజరాత్ 3) ఆంధ్రప్రదేశ్ 4) కేరళ

**31.** ప్రపంచంలో విదేశీ పెట్టుబడులను అధికంగా ఆకర్షిస్తున్న దేశం?

1) హాంగ్‌కాంగ్ 2) చైనా 3) అమెరికా 4) జర్మనీ

**32.** మానవ వనరులలో ముఖ్యమైంది ఏమిటో గుర్తించండి.

1) మూలధనం 2) సహజవనరులు 3) సాంకేతికత 4) జనాభా

**33.** 'భూమిపై పుట్టే ప్రతి బిడ్డ ఆర్థికంగా నరకాన్ని పెంపొందించేవాడు అవుతాడు' అని సూత్రీకరించినవారు

1) ఎడ్విన్ కానన్ 2) టి.ఆర్. మాల్థస్ 3) మాథుర్ 4) బాలసింగం



www.eenadupratibha.net

**34.** దేశంలోని జననాల రేటుకు, ఆర్థికాభివృద్ధిలోని మార్పులకు మధ్య ఉండే సంబంధాన్ని తెలియజేసేది

1) మానవ వనరులు 2) జనాభా పరిణామ సిద్ధాంతం
3) అభిలషణీయ జనాభా 4) ఆర్థిక వనరులు

**35.** ఐక్యరాజ్య సమితి అంచనాల ప్రకారం 2000 – 2010 మధ్య కాలంలో ప్రపంచ జనాభా 1.23 శాతం వార్షిక వృద్ధి రేటుతో పెరిగింది. మరి భారత జనాభా వార్షిక వృద్ధి రేటు ఎంత?

1) 0.53% 2) 1.23% 3) 1.24% 4) 2.17%

**36.** స్వాతంత్ర్యానంతరం మొదటిసారి 2001 – 2011 దశాబ్దంలో వార్షిక జనాభా వృద్ధి రేటు బాగా తగ్గింది. అందుకు గల కారణాలను గుర్తించండి.

1) అక్షరాస్యత 2) వైద్య, ఆరోగ్య విషయాల పట్ల అవగాహన
3) మెరుగైన జీవన ప్రమాణాలు 4) అన్నీ

**37.** 2011 జనాభా లెక్కల ప్రకారం అత్యధిక జనాభా ఉన్న రాష్ట్రాల వరుస క్రమం

1) ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, పశ్చిమ్‌బంగ
2) ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ్‌బంగ, బిహార్, మహారాష్ట్ర
3) బిహార్, పశ్చిమ్‌బంగ, ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర
4) ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, పశ్చిమ్‌బంగ, మహారాష్ట్ర

**38.** 2011 జనాభా లెక్కల ప్రకారం మిలియన్ కంటే తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం ఏది?

1) గోవా 2) అరుణాచల్‌ప్రదేశ్ 3) మిజోరం 4) సిక్కిం

**39.** అత్యధిక జనసాంద్రత ఉన్న రాష్ట్రమేది?

1) బిహార్ 2) ఉత్తర్‌ప్రదేశ్ 3) పశ్చిమ్‌బంగ 4) మహారాష్ట్ర

**40.** 2011 లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి మందికి మన దేశంలో శిశు జననాల రేటు?

1) 21.8% 2) 25.8% 3) 7.1% 4) 8.5%

**41.** ప్రపంచంలో 2011 నాటి అంచనాల ప్రకారం అత్యధిక స్త్రీ, పురుష నిష్పత్తి ఉన్న దేశం ఏది?

1) అమెరికా 2) రష్యా 3) బ్రెజిల్ 4) జపాన్

**42.** స్త్రీ, పురుష నిష్పత్తి ఎక్కువగా ఉన్న రాష్ట్రాన్ని గుర్తించండి.

1) ఆంధ్రప్రదేశ్ 2) ఒడిశా 3) తమిళనాడు 4) హరియాణా

**43.** 2011 జనాభా లెక్కల ప్రకారం పట్టణ జనాభా ఎంత?

1) 68.84% 2) 27.21% 3) 31.16% 4) 72.79%

**44.** 2001 నుంచి 2011 వరకు గల దశాబ్ద కాలంలో పెరిగిన స్త్రీల అక్షరాస్యతా శాతాన్ని గుర్తించండి.

1) 9.81% 2) 7.98% 3) 5.85% 4) 11.84%

**45.** 2011 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అక్షరాస్యతా రేటు ఎంత?

1) 66.76% 2) 67.66% 3) 68.66% 4) 72.66%

**46.** భారతదేశ కరెన్సీలో దశాంశ వ్యవస్థను ప్రవేశపెట్టిన భారతదేశ కాయినేజ్ (సవరణ) చట్టాన్ని ఎప్పుడు చేశారు?

1) 1995 2) 1957 3) 1959 4) 1952

**47.** భారతదేశంలో నాణేలను ముద్రించే మింట్‌లు ఎక్కడ ఉన్నాయి?

ఎ) ముంబయి బి) కోల్‌కతా 3) హైదరాబాద్ డి) నోయిడా

1) ఎ, బి 2) సి, డి 3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

**48.** భారతదేశంలో కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్యం ఎవరికి దఖలు పడింది?

1) ఎస్‌బీఐ 2) ఆర్‌బీఐ

3) కేంద్ర ప్రభుత్వం 4) ఆర్థిక శాఖ

**49.** కరెన్సీ పేపర్లను ముద్రించే ప్రింటింగ్ ప్రెస్‌లు ఉన్న ప్రదేశాలు

1) నాసిక్ 2) దేవాస్ 3) హైదరాబాద్ 4) నాసిక్, దేవాస్

**50.** దేశంలో ప్రజలు, వ్యాపార సంస్థల వద్ద ఉండే ద్రవ్యాన్ని ఏమంటారు?

1) ద్రవ్య నియంత్రణ 2) ద్రవ్య సరఫరా

3) ద్రవ్య నియంత్రణా వేగం 4) ద్రవ్య సరఫరా వేగం

**51.** 2014 జనవరి నాటి లెక్కల ప్రకారం దేశంలోని బ్యాంకుల వద్ద డిపాజిట్లుగా ఉన్న ద్రవ్యం ఎంత?

1) 734 బిలియన్లు 2) 7586.4 బిలియన్లు

3) 1734.4 బిలియన్లు 4) 3786.4 బిలియన్లు

**52.** 2014 నాటికి దేశంలోని మొత్తం కరెన్సీలో రూ.100 కరెన్సీ నోట్ల శాతం ఎంత?

1) 36.9% 2) 46.0% 3) 12.4% 4) 1.5%

**53.** మొత్తం కరెన్సీ నోట్లలో సంఖ్యాపరంగా అత్యధికం ఏవి చలామణిలో ఉన్నాయి?

1) 500 2) 100 3) 50 4) 1000

**54.** భారతదేశ రిజర్వ్ బ్యాంకు ప్రకారం ద్రవ్య నిల్వ కొలమానాలు లేదా ద్రవ్య సమష్టిలు ఎన్ని రకాలు?

1) 4 2) 3 3) 6 4) 8

**55.** ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య సప్లయిని నిర్ణయించే అంశాల్లో ప్రధానమైంది ఏది?

1) ద్రవ్య సరఫరా 2) ద్రవ్య గుణకం 3) రిజర్వ్ ద్రవ్యం 4) అన్నీ

**56.** రిజర్వ్ ద్రవ్యంలో ఎన్ని రెట్లు ద్రవ్య సప్లయ్ ఉంటుందనే విషయాన్ని తెలియజేసేది

1) ద్రవ్య సరఫరా వేగం 2) వేగ త్వరణం

3) ద్రవ్య గుణకం 4) ద్రవ్య స్థిర నిష్పత్తి

**57.** నగదు నిల్వల నిష్పత్తి (సీఆర్ఆర్) ఎక్కువగా ఉన్నప్పుడు

1) బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఎక్కువ

2) బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం తక్కువ

3) నగదు నిల్వల నిష్పత్తికి, పరపతికి సంబంధం లేదు

4) ఏదీకాదు

**58.** కరెన్సీ నోట్ల జారీకి ప్రస్తుతం రిజర్వ్ బ్యాంకు అనుసరిస్తున్న ద్రవ్య ప్రాతిపదిక ఏది?

1) అనుపాత రిజర్వ్ పద్ధతి 2) కనీస రిజర్వ్ పద్ధతి

3) విలోమానుపాత రిజర్వ్ పద్ధతి 4) గరిష్ఠ ప్రయోజన పద్ధతి

**59.** ఒక ద్రవ్య యూనిట్‌ను ఒక రోజుకు ఎన్నిసార్లు వస్తుసేవల కొనుగోళ్లు, అమ్మకాల్లో ఉపయోగిస్తారనే విషయాన్ని తెలియజేసేది

1) ద్రవ్య సప్లయ్ 2) ద్రవ్య సరఫరా

3) ద్రవ్య చెల్లింపులు 4) ద్రవ్య చలామణి

**60.** వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి తమకు అవసరమైన రుణాలను పొందగలిగే వడ్డీ రేటు

1) రెపో రేటు 2) రివర్స్ రెపో రేటు 3) ఎస్ఎల్ఆర్ 4) సీఆర్ఆర్

**61.** కేవలం ఉత్పత్తిలో గమనించదగిన పెరుగుదలను ఏమంటారు?

1) ఆర్థిక వృద్ధి 2) ఆర్థికాభివృద్ధి 3) అభివృద్ధి 4) అన్నీ

**62.** ఉత్పత్తిలో పెరుగుదలతో పాటు దాన్ని సాధించడానికి అవసరమైన సాంకేతిక, వ్యవస్థాపూర్వక మార్పులను కలిపి ఏమంటారు?

1) ఆర్థిక వృద్ధి 2) ఆర్థికాభివృద్ధి 3) వృద్ధి సూచన 4) అన్నీ

**63.** ఆర్థిక వృద్ధి అనేది ఏ దేశాలకు సంబంధించిన అంశం?

1) అభివృద్ధి చెందుతున్న 2) అభివృద్ధి చెందిన

3) ఆర్థికంగా వెనుకబడిన 4) ఏదీకాదు

**64.** అనుప్రయుక్తమైన వనరులున్న ఆర్థిక వ్యవస్థలను ఏమంటారు?

1) అభివృద్ధి చెందుతున్న దేశాలు 2) అభివృద్ధి చెందిన దేశాలు

3) వెనుకబడిన దేశాలు 4) అత్యల్ప వనరులున్న దేశాలు

**65.** ఎవరి నిర్వచనం ప్రకారం 60% శ్రామిక శక్తి వ్యవసాయరంగంపై, 40% శ్రామిక శక్తి ఇతర రంగాలపై ఆధారపడే దేశాలను అభివృద్ధి చెందుతున్న దేశాలంటారు?

1) ఐబీఆర్‌డీ 2) ఏడీబీ

3) భారత ప్రణాళికా సంఘం 4) ఐఎంఎఫ్

**66.** మొదటి ప్రపంచ దేశాలని వేటిని సంబోధిస్తారు?

1) పెట్టుబడిదారీ దేశాలు 2) సామ్యవాద దేశాలు

3) నిధుల కొరతతో ఇబ్బంది పడే దేశాలు 4) తూర్పు ఐరోపా దేశాలు

**67.** అధిక జనాభా, తక్కువ సాంకేతిక ప్రగతి, మూలధన కొరత ఉన్న దేశాలను ఆర్థికంగా వెనుకబడిన దేశాలుగా నిర్వచించినవారు

1) జె.ఎం. కీన్స్ 2) ఆడమ్ స్మిత్ 3) అమర్త్యసేన్ 4) రాగ్నార్ నర్క్స్

**68.** ప్రపంచ దేశాలను తలసరి ఆదాయం ఆధారంగా తక్కువ ఆదాయ దేశాలు, నిమ్న ఆదాయ దేశాలు, అధిక ఆదాయ దేశాలు అని 3 రకాలుగా వర్గీకరించినవారు

1) ప్రపంచ బ్యాంకు 2) ఐక్యరాజ్య సమితి

3) ఆసియా అభివృద్ధి బ్యాంకు 4) భారత ప్రణాళికా సంఘం

**69.** భారతదేశ తలసరి ఆదాయం 1951లో 57 అమెరికన్ డాలర్లు. ప్రస్తుత తలసరి ఆదాయం (2014 – 15 ప్రకారం) ఎంత?

1) 728 డాలర్లు 2) 960 డాలర్లు 3) 1128 డాలర్లు 4) 1458 డాలర్లు

**70.** అల్పాభివృద్ధి గల ఆర్థిక వ్యవస్థల లక్షణాన్ని గుర్తించండి.

1) వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత 2) వనరుల అల్ప వినియోగం

3) అధిక జనాభా, మూలధన కొరత 4) అన్నీ

**71.** రోస్టోవ్ ప్రకారం దేశ ఆర్థికాభివృద్ధికి 5 దశలు ఉంటాయి. వీటిలో అత్యంత కీలకమైన దశ ప్లవన దశ (Take off Stage). అయితే ఈ దశ గరిష్ఠంగా ఎంత కాలం ఉండవచ్చు?

1) 1 దశాబ్దం 2) 2 దశాబ్దాలు 3) శతాబ్దం 4) అర్థ శతాబ్దం

**72.** పేదరిక విషవలయాల గురించి చర్చించిన ఆర్థికవేత్త రాగ్నార్ నర్క్స్. మూలధన కొరత వల్ల పేదరిక విషవలయాల్లో చిక్కుకున్న దేశాలు ఆర్థికాభివృద్ధి సాధించాలంటే ఏ వ్యూహాన్ని అనుసరించాలని పేర్కొన్నారు?

1) అసంతులిత వృద్ధి వ్యూహం 2) సంతులిత వృద్ధి వ్యూహం

3) కనీస కృషి సిద్ధాంతం 4) అపరిమిత శ్రమ సప్లయ్ సిద్ధాంతం

**73.** గాజు తెర ఆర్థిక వ్యవస్థను ప్రతిపాదించిన ఆర్థికవేత్త

1) జె.హెచ్. బోకే 2) జార్గన్‌సన్ 3) బెంజిమన్ 4) గౌతమ్ మాథుర్

**74.** ఆర్థిక ద్వంద్వత్వాన్ని ప్రతిపాదించినవారు

1) బెంజిమిన్ హిగ్గిన్స్ 2) ఇమానియేల్ 3) రోడాన్ 4) హర్షమన్

**75.** వెనుకబడిన దేశాల్లోని ప్రజలు అభివృద్ధి చెందిన దేశాల ప్రజల వినియోగ అలవాట్లకు ప్రభావితమై వారిని అనుకరిస్తూ విలాస వస్తువులు, దీర్ఘకాలం మన్నే వస్తువులపై ఖర్చు చేయడం

1) కనిష్ఠ కృషి 2) సాంకేతిక ద్వంద్వత్వం

3) గాజు తెర ఆర్థిక వ్యవస్థ 4) ప్రదర్శనా ప్రభావం

**76.** జీవనాధార రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగులు ఉంటారని వారి ఉపాంత ఉత్పాదకత శూన్యమని తెలిపినవారు

1) లైబిన్‌స్టీన్ 2) రాగ్నార్ ఫిష్ 3) రోడాన్ 4) లూయిస్

**77.** ఆర్థికాభివృద్ధిని అంచనా వేయడానికి 1979లో రూపొందించిన సూచికను గుర్తించండి.

1) భౌతిక జీవన ప్రమాణ సూచిక 2) మానవాభివృద్ధి సూచిక

3) జాతీయ అభివృద్ధి సూచిక 4) అన్నీ

**78.** ఉత్పత్తి పద్ధతిలో మాధ్యమిక వస్తువులను, ఉత్పాదక వస్తువులను గుర్తించడం కష్టం కాబట్టి అక్కడ ఉపయోగించే పద్ధతి

1) వ్యయ పద్ధతి 2) ఆదాయ పద్ధతి

3) విలువ జమ పద్ధతి 4) ఉత్పాదకాల పద్ధతి

**79.** వ్యష్టి ఆదాయం

1) ఉత్పత్తిలో పాల్గొనడం ద్వారా లభించేది + బదిలీ చెల్లింపులు

2) ఉత్పత్తిలో పాల్గొనడం ద్వారా లభించేది – బదిలీ చెల్లింపులు

3) వ్యయార్హ ఆదాయం – పన్నులు

4) అన్నీ

**80.** జాతీయ ఆదాయపు లెక్కలను ఆధునిక పద్ధతుల్లో సాంఘిక పరిగణన అంటారు. అయితే ఈ భావనను ప్రవేశపెట్టినవారు

1) జె.ఎం. కీన్స్ 2) మార్షల్ 3) రాబిన్స్ 4) జె.ఆర్. హిక్స్

**81.** సాంఘిక పరిగణనలో ఆర్థిక వ్యవస్థను ఎన్ని రంగాలుగా విభజించారు?

1) 3 2) 4 3) 5 4) 6

**82.** ఒక దేశ అభివృద్ధి ప్రక్రియ పూర్తయితే అధిక ప్రాధాన్యం గల రంగం

1) ప్రాథమిక రంగం 2) పారిశ్రామిక రంగం 3) సేవల రంగం 4) ఏదీకాదు

www.eenadupratibha.net

**83.** ఒక ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక శక్తి దేనిపై ప్రత్యక్షంగా ఆధారపడి ఉంటుందో గుర్తించండి?

1) స్థూల స్థిర మూలధన కల్పనా రేటు
2) అభివృద్ధి వ్యయం
3) నికర మూలధన రేటు
4) ప్రభుత్వ పరివ్యయం

**84.** భారత్‌లో అధికంగా పొదుపు చేసే రంగం ఏది?

1) బ్యాంకింగ్ రంగం
2) Household Sector
3) Net Capital Sector
4) Total Enterprises Sector

**85.** దేశంలో మొత్తం పొదుపు జాతీయాదాయంలో ఎంత శాతం ఉంటుందో తెలిపేదాన్ని ఏమంటారు?

1) పొదుపు రేటు 2) పెట్టుబడి రేటు 3) ఉద్యమిత్వ రేటు 4) అన్నీ

**86.** ఉత్పత్తి కారకాల దృష్ట్యా జాతీయోత్పత్తి కంటే మార్కెట్ ధరల్లో జాతీయోత్పత్తి ఎక్కువగా ఉండటానికి కారణం

1) పరోక్ష పన్నులు
2) సబ్సిడీలు
3) పరోక్ష పన్నులు – సబ్సిడీలు
4) పరోక్ష పన్నులు + సబ్సిడీలు

**87.** ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ రహిత వృద్ధి ఉంటే వాస్తవ జాతీయ ఆదాయం ప్రస్తుత ధరల జాతీయాదాయంతో పోల్చి చూసినప్పుడు

1) తక్కువ ఉంటుంది
2) సమానంగా ఉంటుంది
3) ఎక్కువ ఉంటుంది
4) ఏదీకాదు

**88.** మానవాభివృద్ధి సూచీ విలువ వేటి మధ్యలో ఉంటుంది?

1) 1 – 10 2) 1 – 100 3) 0 – 1 4) 1 – 50

**89.** రిచర్డ్ స్టోన్‌కు కిందివాటిలో దేనితో సంబంధం ఉంది?

1) జాతీయ ఆదాయ విశ్లేషణ
2) పరిశ్రమల విశ్లేషణ
3) సేవల రంగంపై విశ్లేషణ
4) దేశాల ఆర్థిక వ్యవస్థల విశ్లేషణ

**90.** నికర పరోక్ష పన్నులు అంటే

1) పరోక్ష పన్నులు + సబ్సిడీలు
2) పరోక్ష పన్నులు – సబ్సిడీలు
3) నికర ఎగుమతులు – దిగుమతులు
4) ఎగుమతులు – సబ్సిడీలు

**91.** ప్రస్తుతం భారతదేశ జాతీయాదాయానికి ప్రధాన ఆధారం

1) ప్రాథమిక రంగం 2) ద్వితీయ రంగం 3) తృతీయ రంగం 4) విదేశీ రంగం

**92.** ఆంధ్రప్రదేశ్ నికర సేద్య భూమి విస్తీర్ణంలో ఎంత శాతం భూమికి సాగునీటి వసతి ఉంది? (సుమారుగా)

1) 30% 2) 38% 3) 42% 4) 48%

**93.** ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా మొత్తంలో ఎన్నో వంతు నీటిపారుదలపై ఖర్చు పెడుతోంది?

1) $\frac{3}{4}$వ వంతు 2) $\frac{1}{2}$వ వంతు 3) $\frac{1}{3}$వ వంతు 4) $\frac{1}{4}$వ వంతు

**94.** దేశవ్యాప్తంగా ఉన్న దుర్భిక్ష పరిస్థితుల కారణంగా 2025 నాటికి 70% భూభాగం ఎడారి లక్షణాలు సంతరించుకునే ప్రమాదం ఉందని హెచ్చరించిన సంస్థ?

1) ఐక్యరాజ్యసమితి
2) ఆసియా అభివృద్ధి బ్యాంకు
3) ప్రణాళికా సంఘం
4) కేంద్ర జలవనరుల శాఖ

**95.** చిన్న నీటి వనరుల్లో పూడిక తీసి వాటిలో నీటిని నిల్వ ఉంచడం ద్వారా వాటి కింద ఉన్న ఆయకట్టుకు ప్రాణం పోయాలనే లక్ష్యంతో ప్రారంభించిన పథకం

1) జలం – జనం 2) జనం – వనం
3) నీరు – చెట్టు 4) పచ్చని పొలాలు – చక్కని జలవనరులు

**96.** దళిత, గిరిజన రైతులకు చెందిన సాగు భూమికి సాగునీరు అందించే లక్ష్యంతో ప్రారంభమైన పథకాన్ని గుర్తించండి.

1) ఇందిర జలప్రభ 2) ఎన్‌టీఆర్ జలశ్రీ
3) ప్రధానమంత్రి సించాయి యోజన 4) నీరు – చెట్టు

**97.** ఏపీలో చెరువులు అత్యధికంగా ఉన్న జిల్లా ఏది?

1) గుంటూరు 2) పశ్చిమ గోదావరి 3) కడప 4) విజయనగరం

**98.** దేశంలోనే అత్యధికంగా వరి పండించే జిల్లా ఏది?

1) పశ్చిమ గోదావరి 2) కృష్ణా 3) నెల్లూరు 4) తూర్పు గోదావరి

**99.** దేశంలో పొగాకు పంటలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం

1) ఆంధ్రప్రదేశ్ 2) పంజాబ్ 3) ఉత్తర్‌ప్రదేశ్ 4) కర్ణాటక

**100.** ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణల ట్రైబ్యునల్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1965 2) 1970 3) 1975 4) 1983

**101.** ఏ పంటల్లో విక్రయం కాగల మిగులు తక్కువగా ఉంటుంది?

1) వాణిజ్య పంటలు 2) ఆహార పంటలు
3) తోట పంటలు 4) నూనె గింజల పంటలు

**102.** గ్రామీణాభివృద్ధిలో భాగంగా 'గ్రామ దత్తత' కార్యక్రమాన్ని మొదటగా ప్రారంభించిన బ్యాంకు

1) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2) ఇండియన్ బ్యాంక్
3) ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ 4) గ్రామీణ బ్యాంక్

**103.** 'పనికి ఆహార పథకం' మొదట ఎప్పుడు ప్రారంభమైంది?

1) 1977, ఏప్రిల్ 2) 1980, ఏప్రిల్ 3) 1983, అక్టోబరు 4) 1989, నవంబరు

**104.** భారతదేశంలో ఎంత శాతం మందికి వ్యవసాయ రంగంలో నేరుగా ఉపాధి లభిస్తోంది?

1) 26% 2) 36% 3) 46% 4) 56%

**105.** కౌలుదారులు, సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీల మేలును దృష్టిలో ఉంచుకుని భూమిని పునఃపంపకం చేయడమే భూసంస్కరణలు అని నిర్వచనం ఇచ్చినవారు

1) యూఎన్‌వో 2) ఐబీఆర్‌డీ 3) ఐఎంఎఫ్ 4) ఏడీబీ

**106.** నీతి ఆయోగ్ ఉపాధ్యక్షుడు అరవింద్ పనగరియా ఏ విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా పనిచేశారు?

1) హార్వర్డ్ 2) కేంబ్రిడ్జ్ 3) కొలంబియా 4) మిచిగాన్

**107.** నీతి ఆయోగ్‌లో ఆహ్వానితులు కాని వారిని గుర్తించండి.

1) నితిన్ గడ్కరీ 2) స్మృతి ఇరానీ
3) థావర్‌చంద్ గెహ్లాట్ 4) ఎం.వెంకయ్య నాయుడు

www.eenadupratibha.net

**108.** ఆర్థికపరమైన ప్రణాళికల తయారీలో రాష్ట్రాల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే వ్యవస్థ

1) ప్రణాళికా సంఘం 2) ఎన్‌డీసీ 3) నీతి ఆయోగ్ 4) ఐఎస్‌సీ

**109.** రెండుసార్లు ప్రవేశపెట్టిన ప్రణాళికగా దేన్ని పిలుస్తారు?

1) 4వ 2) 5వ 3) 6వ 4) 7వ

**110.** ఆహారోత్పత్తి, ఉపాధి కల్పన, ఉత్పాదకత (Food – Work – Productivity) ప్రధాన అంశాలుగా ప్రారంభమైన ప్రణాళిక ఏది?

1) 7వ 2) 8వ 3) 9వ 4) 10వ

**111.** ఇందిరాగాంధీ 'గరీబీ హఠావో' నినాదం ఏ ప్రణాళికా కాలంలో ఇచ్చారు?

1) 6వ బి) 5వ 3) 4వ 5) 3వ

**112.** ఏ ప్రణాళికా కాలంలో రెండు యుద్ధాలు జరగడం, ముగ్గురు ప్రధాన మంత్రులు మారడం, కరవు తదితర కారణాలు చోటుచేసుకున్నాయి?

1) 3వ 2) 4వ 3) 5వ 4) 6వ

**113.** పేదరిక నిర్మూలన, న్యాయసమ్మతమైన ఆర్థికాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇచ్చిన ప్రణాళికను గుర్తించండి.

1) 4వ 2) 5వ 3) 3వ 4) 2వ

**114.** 12వ ప్రణాళికలో ఏ లక్ష్యాన్ని నిర్ధారించారు?

1) Green Revolution on Seed, Fertiliser, Irrigation

2) Human Resources Development

3) Faster Sustainable and more inclusive growth

4) Special Area Development Programme

**115.** మొత్తం ఆంధ్రప్రదేశ్ ప్రణాళికల ప్రస్థానాన్ని పరిశీలిస్తే అత్యధిక కేటాయింపులు పొందిన రంగం?

1) పరిశ్రమలు 2) సామాజిక సేవలు 3) గ్రామీణాభివృద్ధి 4) నీటిపారుదల రంగం

**116.** శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1965 2) 1968 3) 1972 4) 1975

**117.** సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ (SFDA) ను ఏ ప్రణాళికలో ప్రారంభించారు?

1) 4వ ప్రణాళిక 2) 5వ ప్రణాళిక 3) 6వ ప్రణాళిక 4) నిరంతర ప్రణాళిక

**118.** నాగార్జున విశ్వవిద్యాలయాన్ని ఏ ప్రణాళికా కాలంలో ఏర్పరిచారు?

1) 5వ ప్రణాళిక 2) నిరంతర ప్రణాళిక 3) 6వ ప్రణాళిక 4) ఏదీకాదు

**118.** మాచ్‌ఖండ్, తుంగభద్ర జలవిద్యుత్ ప్రాజెక్టులు ఏ ప్రణాళికా కాలంలో పూర్తి అయ్యాయి?

1) 6వ 2) 5వ 3) 4వ 4) 3వ

**120.** ఏ ప్రణాళికా కాలంలో ఫ్యాక్టరీ చట్టం కింద నమోదైన పరిశ్రమలు 2985 నుండి 5341కు పెరిగాయి?

1) 1వ 2) 2వ 3) 7వ 4) 8వ

**121.** వ్యవసాయదారుల దీర్ఘకాలిక పరపతి సౌకర్యాల నిమిత్తం విత్త సహాయం చేసే బ్యాంకు

1) భూమి అభివృద్ధి బ్యాంకు 2) భూమి తనఖా బ్యాంకు

3) గ్రామీణ వ్యవసాయ బ్యాంకు 4) 1, 2

**121.** స్వాతంత్ర్యానంతరం మన రాష్ట్రం పారిశ్రామిక రంగంలో పశ్చిమ్ బెంగా, గుజరాత్, మహారాష్ట్రల స్థాయికి ఏ కాలానికి రాగలిగింది?

1) 1965 – 66　2) 1975 – 76　3) 1985 – 86　4) 1990 – 91

**123.** మన రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి విధానం (IDP) ఎన్ని సంవత్సరాలకు ఒకసారి ప్రకటిస్తారు?

1) 5　2) 10　3) 8　4) 12

**124.** 2015 – 2020 పారిశ్రామిక అభివృద్ధి విధానం లక్ష్యాలు ఏవి?

1) 2020 నాటికి 10 లక్షల ఉద్యోగాలు అదనంగా సృష్టించడం

2) 2 లక్షల కోట్ల మేర పెట్టుబడులు ఆకర్షించడం

3) పారిశ్రామిక రంగ వాటాను 20.7% నుంచి 25% పెంచడం

4) అన్నీ

**125.** మన రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని వేగవంతం చేయడానికి ఏక గవాక్ష విధానాన్ని ప్రారంభించారు. అందులోని విధానాలను సరళీకృతం చేసే ప్రక్రియను గుర్తించండి.

1) పరిశ్రమ దరఖాస్తు విధానం ఆన్‌లైన్‌లోనే

2) స్వీయ ధ్రువీకరణ ఆధారంగా తక్షణ ఆమోదం

3) నోడల్ ఏజెన్సీల వద్ద సింగిల్ పాయింట్ డేటా ఎంట్రీ దరఖాస్తు విధానం

4) అన్నీ

**126.** మన రాష్ట్రంలో ఉపాధి కల్పన పరంగా అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న రంగం ఏది?

1) ఫుడ్ ప్రాసెసింగ్　2) యంత్ర పరికరాలు

3) ఖనిజాధారితం　4) ఏదీకాదు

**127.** కిందివాటిలో వ్యవసాయ ఆధార పరిశ్రమలను గుర్తించండి.

1) మత్స్య పరిశ్రమ　2) వస్త్ర పరిశ్రమ

3) జనపనార పరిశ్రమ　4) అన్నీ

**128.** కోరమాండల్ ఎరువుల కర్మాగారాన్ని విశాఖపట్నంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?

1) 1955　2) 1967　3) 1977　4) 1987

**129.** 'బ్రాండిక్స్' ఆర్థిక సహకారంతో వెయ్యి ఎకరాల్లో ప్రత్యేక ఆర్థిక మండలిని ఎక్కడ ఏర్పాటు చేశారు?

1) అమరావతి　2) గుంటూరు　3) తిరుపతి　4) విశాఖపట్నం

**130.** మన రాష్ట్రంలో మొత్తం 33 పంచదార పరిశ్రమలు ఉన్నాయి. అయితే వీటిలో సహకార రంగంలో ఉన్నవి ఎన్ని?

1) 18　2) 8　3) 7　4) 12

**131.** జనపనార పరిశ్రమలు ఏ జిల్లాలో అధికంగా ఉన్నాయి?

1) పశ్చిమ గోదావరి　2) విశాఖపట్నం　3) గుంటూరు　4) విజయనగరం

**132.** అగరబత్తీలు, తివాచీ పరిశ్రమకు ప్రసిద్ధమైన ప్రాంతం?

1) ఏలూరు　2) కాళహస్తి　3) నెల్లూరు　4) బందరు

**133.** మన రాష్ట్రంలో అత్యధిక సెజ్ (SEZ)లు ఏ జిల్లాలో ఉన్నాయి?

1) నెల్లూరు　2) విశాఖపట్నం　3) అనంతపురం　4) కర్నూలు

**134.** మన రాష్ట్రంలో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రకటించారు?

1) 1955 – 2000　　2) 2000 – 2005

3) 2005 – 2010　　4) 2010 – 2015

**135.** ఆంధ్రప్రదేశ్‌లో సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయి?

1) 3　　2) 4　　3) 2　　4) 1

**136.** సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రాలని వేటిని పిలుస్తారు?

1) 1000 మెగావాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యం ఉన్నవి

2) 800 – 1000 మెగావాట్ల సామర్థ్యం ఉన్నవి

3) 500 – 800 మెగావాట్ల సామర్థ్యం ఉన్నవి

4) ఏదీకాదు

**137.** ఆంధ్రప్రదేశ్‌లో తొలి సోలార్ విలేజ్ ఏ జిల్లాలో రూపుదిద్దుకుంది?

1) అనంతపురం　　2) కడప　　3) కర్నూలు　　4) చిత్తూరు

**138.** 2018 – 19 నాటికి ఎన్ని మెగావాట్ల పవన, సౌర విద్యుత్ ఉత్పత్తిని సాధించాలని లక్ష్యంగా నిర్ణయించారు?

1) 3,000　　2) 5,000　　3) 10,000　　4) 15,000

**139.** సేవా రంగంలో ప్రధానమైంది రవాణా రంగం. దీన్ని ఎన్ని రకాలుగా వర్గీకరించవచ్చు?

1) 4　　2) 3　　3) 6　　4) 5

**140.** భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అమృత్' పథకానికి మన రాష్ట్రం నుంచి ఎన్నికైన నగర/ పట్టణ పాలకసంస్థల సంఖ్య

1) 15　　2) 21　　3) 25　　4) 31

**141.** మన రాష్ట్ర పోటీతత్వాన్ని అంచనా వేసేందుకు, 'న్యూ విజన్ ఫర్ అగ్రికల్చర్'ను అమలు చేయడానికి రాష్ట్రంతో భాగస్వామ్యం కుదుర్చుకుంటున్న సంస్థ

1) వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్　　2) ఐక్యరాజ్యసమితి

3) ప్రపంచ బ్యాంకు　　4) ఆసియా అభివృద్ధి బ్యాంకు

**142.** నిస్సహాయులైన మహిళలకు ఆశ్రయం, కౌన్సెలింగ్, న్యాయపరమైన సహాయం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ, పునరావాసం లాంటి వాటిని కల్పించడమే లక్ష్యంగా ప్రారంభించిన పథకం?

1) అన్న అమృత హస్తం　　2) మన భవిత　　3) ఉజ్వల పథకం　　4) స్వధార్ పథకం

**143.** కార్మికుడు లేదా అతడి భార్య కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకుంటే ఆదర్శ కుటుంబ ప్రోత్సాహ పథకం కింద వారికి అందించే బహుమతి ఎంత?

1) రూ.2500　　2) రూ.5000　　3) రూ.6000　　4) రూ.7500

**144.** అసంఘటిత రంగ కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే చంద్రన్న బీమా పథకం కింద ఆ కార్మికుడి కుటుంబానికి ఎంత మొత్తం పరిహారం అందుతుంది? (ఈ పథకం 2016, మే 1న ప్రారంభమైంది)

1) రూ.లక్షన్నర　　2) రూ.రెండున్నర లక్షలు

3) రూ.నాలుగు లక్షలు　　4) రూ.అయిదు లక్షలు

**145.** మన రాష్ట్రంలో అత్యధిక తీర రేఖ ఉన్న జిల్లా

1) శ్రీకాకుళం　　2) నెల్లూరు　　3) కృష్ణా　　4) ప్రకాశం

**146.** మన రాష్ట్రంలో ఉత్తర, దక్షిణాలుగా తూర్పు కనుమలు విస్తరించి ఉన్నాయి. నెల్లూరు జిల్లాలో విస్తరించి ఉన్న తూర్పు కనుమలను ఏ పేరుతో పిలుస్తారు?

1) శేషాచలం కొండలు 2) నల్లమల కొండలు

3) ఎర్రమల కొండలు 4) పాపి కొండలు

**147.** రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఇతర రాష్ట్రాలతో సరిహద్దు పంచుకోని జిల్లా ఏది?

1) పశ్చిమ గోదావరి 2) కృష్ణా 3) కడప 4) నెల్లూరు

**148.** ఆంధ్రప్రదేశ్ మొత్తం వరి ఉత్పత్తిలో 50% వాటా గల జిల్లాను గుర్తించండి.

1) తూర్పు గోదావరి 2) పశ్చిమ గోదావరి 3) కృష్ణా 4) గుంటూరు

**149.** 11 – 17 సంవత్సరాల మధ్య గల పేద బాలికలకు విద్య, పోషకాహారం అందించడానికి రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకం

1) రోష్ని పథకం 2) అభయహస్తం

3) కిశోర బాలికా పథకం 4) శుభ్‌కామ్‌నా

**150.** కోనేరు రంగారావు కమిటీ నివేదిక ప్రధానంగా కిందివాటిలో దేనితో సంబంధం కలిగి ఉంది?

1) గరిష్ఠ పరిమితుల మిగులు భూమి

2) ప్రభుత్వ అసైన్డ్ నిర్ణయించిన భూమి

3) జాతి, తెగల (ట్రైబల్) సంస్కరణలు

4) షెడ్యూల్డ్ కులాల సంస్కరణలు

## సమాధానాలు

1-4; 2-3; 3-1; 4-2; 5-2; 6-3; 7-3; 8-2; 9-1; 10-4; 11-3; 12-2; 13-1; 14-3; 15-3; 16-1; 17-4; 18-2; 19-3; 20-4; 21-2; 22-2; 23-1; 24-1; 25-4; 26-3; 27-4; 28-4; 29-2; 30-1; 31-2; 32-4; 33-2; 34-2; 35-3; 36-4; 37-1; 38-4; 39-1; 40-1; 41-2; 42-3; 43-3; 44-4; 45-2; 46-1; 47-4; 48-2; 49-4; 50-2; 51-2; 52-3; 53-1; 54-1; 55-3; 56-3; 57-2; 58-2; 59-4; 60-2; 61-1; 62-2; 63-2; 64-1; 65-3; 66-1; 67-4; 68-1; 69-4; 70-4; 71-2; 72-2; 73-4; 74-1; 75-4; 76-4; 77-1; 78-3; 79-1; 80-4; 81-3; 82-3; 83-1; 84-2; 85-1; 86-3; 87-2; 88-3; 89-1; 90-2; 91-3; 92-1; 93-3; 94-1; 95-3; 96-2; 97-4; 98-1; 99-1; 100-3; 101-2; 102-1; 103-1; 104-4; 105-1; 106-3; 107-4; 108-3; 109-3; 110-1; 111-3; 112-1; 113-1; 114-3; 115-4; 116-2; 117-1; 118-1; 119-4; 120-2; 121-4; 122-3; 123-1; 124-4; 125-4; 126-1; 127-4; 128-2; 129-4; 130-1; 131-4; 132-1; 133-2; 134-1; 135-4; 136-1; 137-2; 138-3; 139-1; 140-4; 141-1; 142-4; 143-2; 144-4; 145-1; 146-3; 147-3; 148-2; 149-3; 150-2.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞ కాంపిటీటివ్ స్టడీ సర్కిల్ నిపుణుల బృందం రూపొందించింది.)**